

ఓటేసి సిరా గుర్తును చూపిస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త కుటుంబ సభ్యులు



ఓటు వేసేందుకు చిత్రసీమకాలనీలోని లిటిల్ చాంప్స్ స్కూల్లో క్యూలో నిల్చున్న ఓటర్లు



వైదేహినగర్‌లోని శ్రీ ఇందు పీజీ కళాశాలలో ఓటేసిన బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్

# 49.11శాతం పోలింగ్

**• ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు • మొత్తం ఓటర్లు 5,93,712 • పోలైన ఓట్లు 2,91,571**



ఓటు హక్కును వినియోగించుకున్న మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలిని వీల్‌చైర్‌లో తీసుకెళ్తున్న సిబ్బంది



సహారాస్టేట్స్‌కాలనీలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న దివ్యాంగురాలు



ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి



మొదటిసారి ఓటేసిన మధుర హారిక



సిరా గుర్తు చూపిస్తున్న మాజీ కార్పొరేటర్ సంగీత



ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూలైన్‌లో నిల్చున్న బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి దంపతులు

ఎల్బీనగర్, నవంబర్ 30 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎల్బీనగర్ నియోకవర్గంలోని పదకొండు డివిజన్లలోని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరిగింది. మొత్తంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో 43 శాతంతో 2,58,790 ఓట్లు పోలయ్యాయి. ఎల్బీనగర్ అసెంబ్లీ స్థానానికి బరిలో ఉన్న 48 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్లు తేల్చేశారు. ఎల్బీనగర్ ఎన్నికల బరిలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ అభ్యర్థిగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా మధుయాష్కీ గౌడ్, బీజేపీ అభ్యర్థిగా సామ రంగారెడ్డిలతో పాటుగా మరో 45 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 5,93,712 మంది ఓటర్లలో శాసన సభ్యుడిని ఎన్నుకునేందుకు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో పురుష ఓటర్లు 2,96,017 మంది కాగా, మహిళా ఓటర్లు 2,70,696 మంది ఉన్నారు. ఇక ఇతర ఓటర్లు 131 మంది ఉన్నట్లుగా ఓటరు లిస్టుల్లో ఉండగా తాజాగా ఓట్లు నమోదయ్యారు. ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 11 డివిజన్ల పరిధిలోని 235 ప్రాంతాల్లో 570 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

నియోజకవర్గంలోని 570 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా సాయంత్రం ఐదు గంటలకు ఓటింగ్ ముగిసే సమయానికి కూడా మందకోడిగానే ముగిసింది. మరోసారి ఎల్బీనగర్ నియోకవర్గంలో 50 శాతం లోపే పోలైనట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తుంది. తొలి రెండు గంటల్లో ఉదయం 9 గంటలకు 5.6 శాతం, ఉదయం పదకొండు గంటల వరకు 11.18 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 24.05 శాతం, సాయంత్రం మూడు గంటల వరకు 36.63 శాతం నమోదు కాగా సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి మొత్తంగా 49.11 శాతం పోలయ్యాయి.

**మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో...**

మన్సూరాబాద్, నవంబర్ 30: మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమై 5 వరకు ముగిసింది. గతంలో కంటే ఈసారి ఓటింగ్ నమోదు శాతం తగ్గినట్లు కనిపించింది. ఈ ప్రాంతంలో నివసిస్తున్న అత్యధికులు ఉమ్మడి నల్గొండ జిల్లా వారు కావడంతో వారంతా తమ కుటుంబసభ్యులతో కలిసి తమ సొంత గ్రామాలలోనే ఓటు వేసేందుకు ఆసక్తి ప్రదర్శించారు. అంతేకాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ముందుగానే ఇక్కడి ఓటర్లను కలుసుకుని... వారి రవాణా సౌకర్యాలు కల్పించడంతో పెద్ద ఎత్తున ప్రజలు నల్గొండ జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలకు తరలివెళ్లారు. కాలనీల కంటే వీకర్‌సెక్షన్‌కాలనీలు, బస్తీలలో నివసించే పేద, మధ్యతరగతి ప్రజలే ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కనిపించింది.

**బ్యాలెట్ బాక్స్‌ల ఏర్పాటులో అయోమయం..**

మన్సూరాబాద్ డివిజన్‌లోని పలు పోలింగ్ బూత్‌లలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్స్‌ల ఏర్పాటు ప్రజలను అయోమయానికి గురి చేసింది. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 48 మంది అభ్యర్థులు ఉన్నారు. ఎడమ వైపు నుంచి కుడి వైపుకు బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేయాల్సి ఉండగా.. ఎన్నికల సిబ్బంది అందుకు భిన్నంగా కుడి నుంచి ఎడమ వైపునకు అంటే 48వ అభ్యర్థి ఉండే బ్యాలెట్ బాక్సును మొదట పెట్టి.. 1వ నెంబర్ ఉండే బ్యాలెట్ బాక్సును చివరకు పెట్టారు. అంటే ఓటరు మొదట 48వ బ్యాలెట్ బాక్సు నుంచి ప్రధాన పార్టీలకు చెందిన 1వ బ్యాలెట్ బాక్సు వైపు చూసుకుంటూ వెళ్లాల్సి వచ్చింది. దీంతో ప్రజలు అయోమయానికి గురయ్యారు.



మొదటిసారి ఓటేసిన వైష్ణవి



ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్



సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని కాకతీయ స్కూల్లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు